నీ నవ్వే... కడదాకా... నా.. కలిమి.

ఈ నువ్వే.. కొసదాకా... నా.. బలిమి.

నీ నవ్వే కడదాకా నా కలిమి.

ఈ నువ్వే కొసదాకా నా బలిమి.

మైమరిపించే ఈ మాటలనే నెరనమ్మి నీ చిటికినవేలు పట్టి నడిచింది నా చెలిమి...

ఆ...ఆ...ఆ...ఆ. చెలిమీ... నా.. ఆ...ఆ...ఆ.. ఆ.. బలిమి.

ఆ...ఆ...ఆ...ఆ. చెలిమీ... నా.. ఆ...ఆ...ఆ.. ఆ.. కలిమి.

నీ నవ్వే కడదాకా నా కలిమి.

ఈ నువ్వే కొసదాకా నా బలిమి.

గాలివాటు పరుగులుగాని నేలమీద నిలబడవేమి..

కల్లబొల్లి కబురుల హామి కడుపు నింపుతుందా స్వామి..

అంబరాన జాబిలినీ.......

అంబరాన జాబిలిని అందుకున్న వాడినని పొగడరాద నా పొడిమి తగువులాడాతావేమి..

తిమ్మిని బొమ్మిని చేసె తెలివికి లేదే లేమీ... నీ కొంటెతనానికి కొంచమైన నాకు కోపం రాదేమీ.....

ఆ...ఆ...ఆ...ఆ. చెలిమీ... నా.. ఆ...ఆ...ఆ.. ఆ.. బలిమి.

ఆ...ఆ...ఆ...ఆ. చెలిమీ... నా.. ఆ...ఆ...ఆ.. ఆ.. కలిమి.

పెనిమిటిగా దొరికాడండి పాతికేళ్ళ పసి పాపాయి...

వీసమెత్తు రోషములేని మీసకట్టుగల మొగలాయి...

మాటకారినేగాని మోసగాన్ని కాను అని.................

మాటకారినేగాని మోసగాన్ని కాను అని..

www.telugulyrics.org

బాంచన్ నీ కాళ్లు మొక్కుతా కసురుకోకే ఉరిమురిమి...

అబ్బా! కాలికివేస్తే మెడకేసే తమ ఇచ్చకాలకేమి..

ఆ గడుసుతనానికి కొంచమైన నాకు కోపం రాదేమీ.........

ఆ...ఆ...ఆ...ఆ. చెలిమీ... నా.. ఆ...ఆ...ఆ.. ఆ.. బలిమి.

ఆ...ఆ...ఆ...ఆ. చెలిమీ... నా.. ఆ...ఆ...ఆ.. ఆ.. కలిమి.

www.telugulyrics.org